క్లుప్తంగా

నేడు వైఎస్సార్‌ సీపీ కార్యాలయం ప్రారంభం

పెద్దదోర్నాల: నేడు మండల కేంద్రంలోని పెద్దదోర్నాలలో వైఎస్సార్‌ సీపీ మండల కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్‌ గంటా వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు. యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌చార్జి తాడిపర్తి చంద్రశేఖర్‌ చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనాలని కోరారు.

నేడు కందులాపురంలో ఎన్నికల ప్రచారం

కంభం: కందులాపురం పంచాయతీ పరిధిలోని గురుకుల పాఠశాల సమీపం నుంచి సోమవారం సాయంత్రం 5 గంటలకు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు మండల కన్వీనర్‌ గొంగటి చెన్నారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మాజీ సర్పంచ్‌ మోహన్‌రెడ్డి

బేస్తవారిపేట: మండలంలోని పందిళ్లపల్లెలో మాజీ సర్పంచ్‌ కర్నాటి మోహన్‌రెడ్డి గృహ ప్రవేశ వేడుకల్లో వైఎస్సార్‌ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు మోహన్‌ రెడ్డి కుటుంబ సభ్యులు శాలువ, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, కడప వంశీధరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి నరసింహ స్వామి ఉత్సవాలు

కురిచేడు: మండలంలోని దేకనకొండ వద్ద గల సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు శేషభట్టర్‌ గురూజీ తెలిపారు. సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం, మంగళవారం స్వామివారి తిరునాళ్ల మహోత్సవం జరుగుతుందని తెలిపారు.

కోడిపందెం జూదరుల అరెస్ట్‌

ముండ్లమూరు: మండలంలోని తమ్మలూరు గ్రామ సమీపంలో ఆదివారం కోడిపందాల స్థావరంపై దర్శి స్పెషల్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ బ్యూరో (ఎస్‌ఈబీ) అధికారులు దాడి చేశారు. గ్రామ శివారు ప్రాంతం చిలకలేరు వద్ద కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్‌ఈబి సీఐ బి. సుందరరామయ్య తెలిపారు. ఈ దాడిలో కోడి పందేలు నిర్వహిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి ఆరు కోళ్లు, పది పందెం కోడి కత్తులు, 8460 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను దర్శి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

మంచి నీటి సమస్యకు పరిష్కారం



డీప్‌ బోరు ద్వారా నీటి సరఫరా చేస్తున్న ఉప సర్పంచ్‌

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు పంచాయతీ నాయుడుపేట గ్రామంలో రెండు డీప్‌ బోర్లు వేసి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. గ్రామ వైఎస్సార్‌ సీపీ నాయకులు, ఉప సర్పంచ్‌ గాడి కోనేటిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకట కొండయ్య మాట్లాడుతూ గ్రామంలోని పడమటి బజారులో మంచినీటి సమస్య ఉందని గతంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, స్థానిక ఎంపీటీసీ ఉడుముల రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రెండు బోర్లు మంజూరు చేయడంతో ఇటీవల బోర్లు వేసి నీటి సరఫరా చేశామన్నారు. బోర్లు వేయడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు బియ్యం పంపిణీ

కురిచేడు: స్థానిక వాల్మీకి బజారులోని పేద కుటుంబాలకు సొసైటీ ప్రెసిడెంటు పోతిరెడ్డి నాగిరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి.. బియ్యం బస్తాలు ఆదివారం అందజేశారు. 5 కుటుంబాల యజమానులు మృతి చెంది ఆ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు బియ్యం అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. పొట్టి పాపులమ్మ, అంకె రాములు, కొలూరి నరసమ్మ, నల్లబోతుల సుబ్బులు, సాకె రామారావు కుటుంబాలకు 25 కిలోల బియ్యం చొప్పున విడివిడిగా అందజేశారు. సచివాలయ కన్వీనర్‌ కొలూరి నర్సింహులు, అంకె గోపాల కృష్ణ, అనుగొండ వెంకటనారాయణ, అంకె వెంకటేశ్వర్లు, భోగ్యం సుబ్బారావు, అంకె నారాయణ, దెయ్యాల వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, కొలూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అండగా ఉంటా



బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను సన్మానిస్తున్న నాయకులు



సమావేశానికి హాజరైన గ్రామీణ వైద్యులు

● ఆత్మీయ సమావేశంలో శివప్రసాద రెడ్డి

దర్శి: వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు తక్కువ ఫీజుతో వైద్య సేవలందించే గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ లక్ష్మీశ్రీనివాస కల్యాణ మండపంలో ఆదివార దర్శి డివిజన్‌ ప్రజావైద్యుల సంక్షేమ సంఘం సభ్యులతో జిల్లా పరిషత్‌ చైర్మన్‌ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి శివప్రసాద రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడుతున్న వైద్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించటం డాక్టర్‌గా ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వచ్చే బాధలు తమ బాధల్లా ఫీలై వారు త్వరగా కోలుకోవాలని, తమకు చేతనైనంత అనుభవంతో కూడిన వైద్య సేవలందించటమే కాకుండా పెద్ద జబ్బులను సైతం సంబంధిత ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్యచికిత్సలు చేయిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు గురించి కొనియాడారు. రాష్ట్రంలో ఒక్క రూపాయి డాక్టర్‌ అనగానే గుర్తుకు వచ్చేది వైఎస్‌ రాజశేఖర రెడ్డి మాత్రమే అన్నారు. అందువలన ఆయన 108, 104, ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్‌ వైద్యం అందించారన్నారు. ఆయన తనయుడు వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఏ పేదవారైనా ప్రాణాపాయ స్థితిలో ఉండి అన్నా అంటే అక్కున చేర్చుకుని అన్ని విధాలా ఆదుకుని వైద్యచికిత్సలు చేయించి వారి ముఖాల్లో ఆనందం చూస్తున్న ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. బూచేపల్లి కుటుంబం గత 25 సంవత్సరాలుగా జిల్లాలో అంబులెన్సు సౌకర్యం, మెడికల్‌ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలందించినట్లు తెలిపారు. దివంగత దర్శి మాజీ శాసన సభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య, వైద్యసేవలను అందించారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నామన్నారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర రెడ్డి గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారని, ఆతరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం దానిని రద్దుచేసి గ్రామీణ వైద్యులను రోడ్డున పడేసిందని, తిరిగి గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమం కొనసాగించాలని, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌ ఇప్పించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మోటాటి కృష్ణారెడ్డి కోరారు. రాబోయే ఎన్నికల్లో దర్శి నియోజకవర్గ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి ఫ్యాను గుర్తు పైఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, దాని ద్వారా వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. సంఘం సమస్యలు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని శివప్రసాదరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజావైద్యుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, దర్శి డివిజన్‌ నాయకులు, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

వేగంగా షాదీఖానా నిర్మాణం

● ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా



ఎమ్మెల్యే రాంబాబు, షంషేర్‌ను సన్మానిస్తున్న షాదీఖానా కమిటీ సభ్యులు

మార్కాపురం రూరల్‌: మార్కాపురం ప్రాంత ముస్లింల చిరకాల స్వప్నమైన షాదీఖానాను వేగంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం షాదీఖానా శ్లాబ్‌ నిర్మాణాన్ని పురస్కరించుకుని ఆయన పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక దువా చేశారు. ఏడాది క్రితమే పనులు ప్రారంభం కాగా సాంకేతిక కారణాల వల్ల నిర్మాణంలో జాప్యం చోటుచేసుకుంది. రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం షాదీఖానా నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయడంతో నెల రోజుల నుంచి పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రత్యేక దువాలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ షంషేర్‌ ఆలీబేగ్‌, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ షేక్‌ ఇస్మాయిల్‌, డాక్టర్‌ మగ్బుల్‌బాషా, నజీర్‌ అహ్మద్‌, కౌన్సిలర్‌ సలీం, షాదీఖానా కమిటీ చైర్మన్‌ ఇస్మాయిల్‌, కోఆప్షన్‌ సభ్యులు అమీరుల్లాఖాన్‌, కరీముల్లా, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న నాయకులు

కొనకనమిట్ల: వైఎస్సార్‌ సీపీ అత్యధిక మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైస్‌ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్‌ విభాగం కార్యదర్శి మంచికల చినకోటేశ్వరరావు ఆదివారం ఎమ్మెల్యే అన్నాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ.. త్వరలోనే మండలంలో పర్యటించి అందరినీ కలుస్తానని చెప్పారు. అనంతరం నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని కలిసి సన్మానించారు. వద్దిమడుగు సర్పంచ్‌ పిన్నిక పిచ్చయ్య, కొనకనమిట్ల మాజీ సర్పంచ్‌ పునుగోటి నారాయణమ్మ అంజిరెడ్డి, ఏసేబు, నాయకులు కట్టా రమణయ్య, శివారెడ్డి, జి.శ్రీనివాసులరెడ్డి, జానుబాబు, ఎం.స్టీఫెన్‌ తదితరులు ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరిక

● ఆహ్వానించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాంబాబు, పక్కన చైర్మన్‌ బాలమురళీకృష్ణ

మార్కాపురం: వైఎస్సార్‌ సీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని 18వ బ్లాక్‌కు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్‌ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే తన దృష్టికి తీసుకునిరావాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో చేరిన గోకుల కాలనీకి చెందిన ఏరువ శ్రీనివాసులు, ఆదినారాయణ, గోవింద్‌ తదితరులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ బాలమురళీకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రజకులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న అన్నా కృష్ణచైతన్య

మార్కాపురం టౌన్‌: రానున్న అసెంబ్లీ, పార్లమెంట్‌ ఎన్నికల్లో రజకులందరూ వైఎస్సార్‌ సీపీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. ఆదివారం స్థానిక హవేలీ ఫంక్షన్‌ హాల్లో రజకుల ఆత్మీయ సమావేశాన్ని లక్ష్మీచెన్నకేశవ దేవస్థాన మాజీ ధర్మకర్త సురభి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని, మళ్లీ జగనన్న అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలతో ప్రజలకు సేవలందిస్తారన్నారు. బీసీ వర్గాలకు వైఎస్సార్‌ సీపీ పెద్దపీట వేసి రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైనాన్ని వివరించారు. ఓట్ల కోసం బీసీలను టీడీపీ నాయకులు బెదిరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వారి దౌర్జన్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. రజకులు తమ కులదైవం విగ్రహాన్ని పెట్టుకునేందుకు డివైడర్‌పై స్థలాన్ని కేటాయించాలని, గుండ్లకమ్మ నదీ సమీపంలో శ్మశానవాటిక ఏర్పాటుకు సహకరించాలని కృష్ణచైతన్యను కోరగా సానుకూలంగా స్పందించారు. ముందుగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్‌ గుంటక సుబ్బారెడ్డి, సురభి భాస్కర్‌, కె.కేశవ, నారాయణ, సీహెచ్‌ శ్రీనివాసులు, పి.శ్రీనివాసులు, మహేష్‌, శ్రీనివాస్‌, బాలాజీ, టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

పుల్లలచెరువు: మండలంలోని వైఎస్సార్‌ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పార్టీ విజయానికి కృషి చేయాలని ఎంపీపీ వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్‌ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌ సీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇటీవల పార్టీ కన్వీనర్‌గా పనిచేసిన బీవీ సుబ్బారెడ్డి పార్టీ ఫిరాయించారన్నారు. ఆయన పార్టీలో అన్ని పదవులు అనుభవించి పార్టీ మారడం నమ్మక ద్రోహం అన్నారు. ఆయన పార్టీ మారితే టీడీపీకి పుల్లలచెరువు మండలంలో వైఎస్సార్‌ సీపీ పార్టీ మెజారిటీ తగ్గుతుందని భ్రమ పడుతున్నారని, తమ పార్టీ ఓటు బ్యాంక్‌ ఎక్కడికీ పోలేదన్నారు. ఇప్పుడు నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రశేఖర్‌ నాయకత్వంలో గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వైఎస్సార్‌ సీపీ సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్‌ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్‌ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వరనాయక్‌, రవణారెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్లు గాలిరెడ్డి, కృష్ణ, ఎంపీటీసీ రాములు, యూత్‌ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు రవణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్‌ గంగరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ కమిటీ సభ్యుడు కోటేశ్వరావు, డైరెక్టర్‌ రఘు, మాజీ సర్పంచ్‌ రవణారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు రోసిరెడ్డి, గడ్డం సుబ్బయ్య, వెంకటరెడ్డి, దినేష్‌ యాదవ్‌, కృష్ణారావు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు దీవించండి



సంక్షేమ లబ్ధి కరపత్రాలు అందజేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్‌: నవరత్నాలతో నిరుపేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని మార్కాపురం వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి అన్నావెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. ఆదివారం పొదిలి నగర పంచాయతీలోని 7, 8వ వార్డుల్లో నవాబుమిట్ట, మసీదుతోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మత బేధం లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు దీవించాలని ప్రజలను కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డిని ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్‌ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు గుజ్జుల రమణారెడ్డి, కార్యదర్శి కొత్తపులి బ్రహ్మరెడ్డి, జిల్లా సేవాదళ్‌ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శి మండలపు శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, మాజీ ఎంపీపీ నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్‌, మాబాషా, ముల్లాహసన్‌వలి, పి.శ్రీనివాసరావు, జాకీర్‌, ఫిరోజ్‌, సింగారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పలువురికి బూచేపల్లి ఆర్థిక సాయం



రాయపూడి వెంకటయ్యకు ఆర్థిక సహాయం అందజేసి వివరాలు తెలుసుకుంటున్న బూచేపల్లి శివప్రసాద రెడ్డి

ముండ్లమూరు: మండలంలోని రమణారెడ్డిపాలెం, వేములబండలో ఆదివారం పలువురు వైఎస్సార్‌ సీపీ నాయకులకు దర్శి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. రమణారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌ సీపీ నాయకుడు రాయపూడి వెంకయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెప్పి పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. వేములబండ గ్రామానికి చెందిన సల్లూరి సామేలు ప్రమాదంలో గాయపడగా అతనికి పది వేలు అందించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామన్నారు. నాయకులు నూకతోటి మధు, కోడూరి శ్రీను, గోపనబోయిన అంకాలు, దార్ల వెంకటరావు, దార్ల నాగయ్య పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



శిలాఫలకాలపై పేపర్‌ అంటించడాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఓ, ఎంపీడీఓ



పెద్దారవీడులో విగ్రహానికి ముసుగు వేయించిన తహసీల్దార్‌ దాస్‌

పెద్దారవీడు: సార్వత్రిక ఎన్నికల కోడ్‌ అమల్లో ఉన్నందున మండలం పరిధిలో ఎన్నికల నింబంధనలు ఉల్లగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్‌ కె. దాస్‌ అన్నారు. మండల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది పకడ్బందీగా చర్యలు చేపట్టారు. మండల కేంద్రం పెద్దారవీడులో ఆదివారం పలు ప్రాంతాల్లో గోడ పోస్టర్లు, బ్యానర్లు తొలగించడంతో పాటు రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు తొడిగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో గ్రామాల్లో కోడ్‌ ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, పార్టీల నాయకులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీఆర్‌ఏలు వేశపోగు వందనం, షేక్‌ నాసర్‌వలి, వేశపోగు రవీంద్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కురిచేడు: సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైన దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పక అమలు చేయాలని తహసీల్దార్‌ ఏపీ సుధాకర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. దర్శి అసెంబ్లీ ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారని, మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంసీసీ కోడ్‌ సక్రమంగా అమలు చేయాల్సిందిగా పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ఫ్లెక్సీలను తొలగించిన అధికారులు

బేస్తవారిపేట: ఎన్నికల కోడ్‌ అమల్లోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మండలంలో ఉన్న నాయకుల విగ్రహాలకు ఆదివారం ముసుగులు వేశారు. పార్టీలకు సంబంధించిన వాల్‌ పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించారు. ఆర్‌ఓ డి. నాగజ్యోతి, తహసీల్దార్‌ బి. పద్మావతి, ఎంపీడీఓ పార్వతిలు బేస్తవారిపేట, నేకునాంబాద్‌, పెద్ద ఓబినేని పల్లె గ్రామాల్లో పర్యటించారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం



అనాథ పిల్లలకు నగదు వివరాలు అందిస్తున్న జేఏసీ నాయకులు

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురంలో తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలైన ముగ్గురు పిల్లలకు జిల్లా బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జేఏసీ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందచేశారు. రూ.15,600 నగదును పిల్లల బ్యాంకు ఖాతాలో జమచేసి, వివరాలను పిల్లలను అందచేశారు. మార్కాపురం సబ్‌రిజిస్ట్రార్‌ డి. బాలయ్య, గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం. రంగనాయకులు, నాయకులు డి. వెంకటేశ్వర్లు, బాల రంగయ్య, భూతరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్యాంపస్‌ ఇంటర్వ్యూల్లో 9 మంది ఎంపిక

కంభం: స్థానిక వాసవీ డిగ్రీ కళాశాలలో ఆదివారం గ్యారప్‌ సొల్యూషన్స్‌ హైదరాబాదు వారిచే నిర్వహించిన క్యాంపస్‌ ఇంటర్వ్యూల్లో 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ కె. రాము తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని కళాశాల కరస్పాండెంట్‌ గోళ్ళ సుబ్బరత్నం కోరారు.

గెలిచే దమ్ము లేకే పొత్తులు



గజమాలలతో ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ముండ్లమూరు: ఎన్నికల్లో సొంతంగా గెలిచే దమ్ము లేకనే పొత్తులకోసం చంద్రబాబు వెంపర్లాడి బీజేపీ కాళ్ళు పట్టుకుని పొత్తుని సాధించాడని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. పొలవరంలో ఆదివారం నిర్వహించిన మన ఊరు మనశివన్న కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. క్రేన్‌ సాయంతో గజమాలలు వేసి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్‌జగన్‌ మోహన్‌ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఈ రాష్ట్రంలో ఏపార్టీకి లేదన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అసెంబ్లీలో జగన్న పక్కన కూర్చునే భాగ్యాన్ని నాకుమారుడికి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డినిని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, పలువురు నేతలు మేడికొండ జయంతి, బంకా రమణమ్మ నాగిరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, సూదిదేవర అంజయ్య, నంబూరి లీలమ్మ ఏసు, కర్జా భాస్కర్‌రెడ్డి, వెంగళరెడ్డి, నెమలిదిన్నె సుబ్బారెడ్డి, ముతికేపల్లి కృష్ణారెడ్డి, మిట్టా శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసరావు, బండారు బ్రహ్మయ్య, వల్లెపు హనుమంతరావు, రాజశేఖరరెడ్డి, బాపిరెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారావు, శాంతకుమార్‌ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

దొనకొండ: స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం 10వ తరగతి 40 మంది బాలికలకు ఆదివారం పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. దర్శి బహుజన ఉద్యోగ సంఘం నాయకులు అట్టలు సమకూర్చారు. వాటిని మండల విద్యాధికారి 2 షేక్‌ అమీర్‌ పంపిణీ చేశారు.

పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయండి



పార్టీ నేతలతో అన్నా రాంబాబు

తర్లుపాడు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ అఖండ విజయం సాధించేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కోరారు. ఆదివారం తర్లుపాడులో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో మారు జగన్‌ ముఖ్యమంత్రి కావాలని, అందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని, తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మీ రామ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి, జిల్లా జేసీఎస్‌ కన్వీనర్‌ భవనం రామ చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ మీరావలి, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి, కోఆప్షన్‌ సభ్యులు అక్బర్‌ అలీ, సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు పెద్ద మస్తాన్‌, ఎంపీటీసీలు, అంకమ్మ, పార్వతి రమేష్‌ రెడ్డి, సర్పంచ్లు వరాలు, కాశయ్య, పార్టీ నాయకులు కంది ప్రమీల రెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్‌ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎబినేజర్‌ తదితరులు పాల్గొన్నారు.